క్లుప్తంగా

సీఐని సన్మానించిన కౌన్సిలర్లు



సీఐ తిర్మల్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కౌన్సిలర్లు తిరుమల్‌రెడ్డి, ముత్యంరాజు

హుజూరాబాద్‌: హుజూరాబాద్‌టౌన్‌ సీఐగా బాధ్యతలు స్వీకరించిన తిరుమల్‌గౌడ్‌ను ఆదివారం వా ర్డు కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్‌ రెడ్డి, అపరాజ ము త్యంరాజు, బీఆర్‌ఎస్‌ నాయకుడు గందె శ్రీనివాస్‌ మర్యాద పూర్వకం గా కలిసి శాలువాతో సత్కరించారు. శాంతిభ ద్రతల పరిరక్షణ, ట్రాఫిక్‌ నియంత్రణ కోసం సీఐ తీసుకుంటున్న చర్యలు అభినందనీయ మని వార్డు కౌన్సిలర్లు కొనియాడారు.

చెరువుల ఆక్రమణపై సమాచారం ఇవ్వండి



మాట్లాడుతున్న రామారావు

ఇల్లందకుంట: చెరువుల ఆక్రమణపై సమాచారం ఇవ్వాలని, ప్రకృతి పరిరక్ష ణకు ప్రజలు ముందుకు రావాలని కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు ఇం గిలే రామారావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భం గా ఆదివారం మాట్లాడారు. మండలంలోని 18 గ్రామాల్లో చెరువుల ఆక్రమణపై సంబంధిత అధికారులకు ఆయా గ్రామ ప్రజలు సమా చారం ఇవ్వాలని, ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడాలన్నారు. చెరువుల పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు.

జిల్లాలకు 'హైడ్రా'ను పంపించాలి




మాట్లాడుతున్న బోయిన తిరుపతి

తిమ్మాపూర్‌: హైద రాబాద్‌లో ఆక్రమణల తొలగింపునకు ప్రభు త్వం ఏర్పాటు చేసిన హైడ్రా తరహా సంస్థను కరీంనగర్‌ జిల్లాలో ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బోయిన తిరుపతి అన్నారు. బీఆర్‌ఎస్‌ పాలన లో అన్ని జిల్లాల్లో ప్రభుత్వ భూములు, చెరు వులు, కుంటలు ఆక్రమణకు గురయ్యాయని, వాటిని కూల్చేందుకు అన్ని జిల్లాలకు హైడ్రాను పంపించాలని కోరారు. ఈమేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. హైడ్రా లాంటిది కరీంనగర్‌కు రాగానే మొదట సీపీఐ పక్షాన ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నా మని, మండలంలో ఎస్సారెస్పీకి సంబంధిం చిన భూములు రియల్టర్ల చేతిలో కబ్జాకు గుర య్యాయని కొన్ని ప్రాంతాల్లో చెరువులు, కుం ట శిఖం భూముల్లో నిర్మాణాలు కూడా చేప ట్టారని తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూరాబాద్‌: పట్టణంలోని నలంద హైస్కూ ల్‌ 1993–94 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చాలా ఏళ్ల తర్వాత ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్ర మంలో గాజుల సునీల్‌, దాసరి రాజేందర్‌రెడ్డి, సబ్బని తిరుపతి, కంకణాల రమేశ్‌రెడ్డి, రమ ణారెడ్డి, మంద వేణుగోపాల్‌ పాల్గొన్నారు.

శ్రీకృష్ణాష్టమి వేడుకలకు తరలిరండి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రాజు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌరస్తాలో యాదవ సంఘం కుల బాంధవుల ఆధ్వర్యం లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించే కార్యక్ర మానికి తరలిరావాలని యాదవ విద్యావం తుల జిల్లా అధ్యక్షుడు అబ్బరవేన రాజుయా దవ్‌ పిలుపు నిచ్చారు. పట్టణంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గాంధీ చౌక్‌ వద్ద సోమవారం సాయంత్రం ఉట్టికొ ట్టుట, శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరగనుందని, హుజూరాబాద్‌ నియోజకవర్గ ప్రజాప్రతినిధు లు, అధికారులు, ప్రజలు ఆహ్వానం పలుకుతు న్నామని తెలిపారు. ఉట్టికొట్టిన వారికి భారీ బహుమానం అందజేస్తామన్నారు. కార్యక్ర మంలో జమ్మికుంట, ఇల్లందకుంట మండ లాల యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌, రాములు, కురమ సంఘం నాయకులు కుమా ర్‌, మల్లయ్య యాదవ్‌ పాల్గొన్నారు.

మన్‌కీ బాత్‌ వీక్షణ

కరీంనగర్‌ టౌన్‌: దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన్‌ కీ బాత్‌ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ నాయకులు 59వ డివిజన్‌లోని 164వ బూత్‌ అధ్యక్షురాలు దయ్యాల వరలక్ష్మి నివాసంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర హరి లక్ష్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రెడ్డెడ్డి శ్రీనివాస్‌, మామిడి చైతన్య, ఆంజనేయులు, కరుణాకర్‌, సంజీవ్‌ కుమార్‌, అశోక్‌కుమార్‌, మామిడి రమేశ్‌ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్‌ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మినీ స్టీల్‌ బ్యాంక్‌

ప్లాస్టిక్‌ రహితం.. సమాజ హితం

- మున్సిపల్‌లో మినీ స్టీల్‌ బ్యాంక్‌ ఏర్పాటు
- ప్లాస్టిక్‌ వినియోగం తగ్గించడమే లక్ష్యం
- జమ్మికుంట పట్టణ మహిళా సమాఖ్య సంఘం సభ్యుల ముందడుగు

జమ్మికుంట: కాలుష్య కారకాలతో వాతావరణంలో పలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్న ప్లాస్టిక్‌ వినియోగం తగ్గడం లేదు. జమ్మికుంట మున్సిపల్‌ పరిధిలోని జీవనజ్యోతి పట్టణ సమాఖ్య మహిళా సంఘం తమవంతుగా ప్లాస్టిక్‌ వాడకం తగ్గించడం వైపు అడుగులు వేస్తున్నారు. పర్యావరణాన్ని కలుషితం చేయడంలో ప్లాస్టిక్‌ కూడా ఒక కారక మని గుర్తించి మినీ స్టీల్‌ బ్యాంక్‌ ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్‌ రహితం, సమాజం హితం అనే స్ఫూర్తితో ముందుకుసాగుతున్నారు.

చిన్నశుభకార్యాలకు ..

తొలుత చిన్న శుభకార్యాలు, ప్రత్యేక పూజా కార్యక్ర మాలు, సమావేశాలకు స్టీల్‌ బ్యాంక్‌ ద్వారా సామగ్రిని కి రాయి ఇవ్వాలని నిర్ణ యించుకున్నారు. మున్సిపల్‌ పరిధి లోని ఇళ్లల్లో జరిగే చిన్న ఫంక్షన్‌లలో ప్లాస్టిక్‌ వాడకం తగ్గించి, స్టీల్‌ వస్తువుల వినియోగం పెంపొందించేందుకు కృషి చేయాలని నిర్వహించుకున్నారు. అందుకు రూ. యాభైవేలతో స్టీల్‌ సామగ్రి కొనుగోలు చేసి నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. బాధ్యతలను ఆర్పీ సరళ, సీఎల్‌ఆర్పీలు జ్యోతి, మంజుల చేపట్టారు.

మున్సిపల్‌, కార్పొరేషన్‌ పరిధిలో మినీ స్టీల్‌బ్యాంక్‌లు	
కరీంనగర్‌లో	6
హుజూరాబాద్‌	1
జమ్మికుంట	1
కొత్తపల్లి	1

ఆదాయం సమకూరుతుంది



పట్టణ సమాఖ్యలో 748 మహిళా సంఘాలు ఉన్నాయి. ఆయా మహిళా సంఘాల పరిధిలో సుమారు ఎనిమిది వేల వరకు సభ్యులు ఉన్నారు. సభ్యులు ప్లాస్టిక్‌ సామగ్రి వాడకం తగ్గించి స్టీల్‌ బ్యాంక్‌ ద్వారా వస్తువులు కిరాయికి ఇవ్వాలని, మేము కూడా వినియోగించుకోవాలని నిర్ణ యించుకున్నాం. ప్లాస్టిక్‌ వినియోగం తగ్గిం చడం లక్ష్యంగా ముందుకు కదులుతున్నాం. శ్రావణ మాసంతో శుభకార్యాలు ప్రారంభమ య్యాయి, తక్కువ ధరకు స్టీల్‌ వస్తువులు కిరాయికి ఇవ్వనున్నాము. అలాగే సంఘానికి ఆదాయం సమకూరుతుంది. ప్లాస్టిక్‌ రహిత సమాజంలో భాగస్వాములం అవుతాం.

– ఉప్పుల రాణి, జీవనజ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు, జమ్మికుంట

జమ్మికుంట మండలం పరిధిలోని ఆయా గ్రామా ల్లోని మహిళా సంఘాల సభ్యులు ప్లాస్టిక్‌ నివారణ కోసం స్టీల్‌ బ్యాంక్‌లు ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు ముందుకు రావాలని ఏడీఎంసీ మానస సూచించారు.



చిగురుమామిడి: బొల్లొనిపల్లెలో పోచమ్మ బోనాలతో అమ్మవారి ఆలయానికి వెళ్తున్న మహిళలు



శంకరపట్నం: హోమం నిర్వహిస్తున్న పండితులు

ఘనంగా పోచమ్మ బోనాలు

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామ పరిధి బొల్లొనిపల్లెలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ప్రతి ఇంటినుంచి మహిళలు నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి ఊరే గింపుగా వెళ్లారు. గ్రామ శివారులో పోచమ్మ ఆలయం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. కార్యక్ర మంలో మాజీ వార్డు సభ్యుడు గట్టు సంపత్‌, బొల్లి రాజు, నాగరాజు, రాజయ్య, వెంకటయ్య, రాజేశం, మల్లేశం, బాలయ్య, బైరి వెంకటస్వామి, ఎంద్ర భూమయ్య, పెండ్యాల రాజిరెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం వేణు గోపాస్వామి ఆలయంలో ఆదివారం వేదపండితు లు హోమం నిర్వహించారు. శ్రీకృష్ణజన్మాష్టమి సం దర్భంగా వాస్తుహోమం, గణపతిపూజ, తదితర పూజాకార్యక్రమాలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో భక్తులకు అన్నప్రసాదం అందించారు.

జానపద కళలను కాపాడుకుందాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

శంకరపట్నం: జానపద కళలను కాపాడుకుం దామని మానకొండూర్‌ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. మండలంలోని మొలంగూర్‌ శివారుఓఫంక్షన్‌హాల్‌లో ఆదివారం రాత్రి కళారవళి సోషియో కల్చరల్‌ అసోసియేషన్‌ వార్షికోత్సవం సందర్భంగా జానసద కళోత్సవాలు నిర్వహిం చారు. రాష్ట్రభాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పా ల్గొని కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్‌, గోపాల్‌రావు, బస్వ య్య, సమ్మిరెడ్డి, జానపద కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యం

గంగాధర: మండలంలోని వివిధ గ్రామాలకు చెం దిన 311 మందికి రూ.63,39,500 సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు మంజూరయ్యాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం గంగాధర క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

బదిలీపై వెళ్లిన అధికారులకు సన్మానం



చొప్పదండి: రుక్మాపూర్‌లో ఆయా శాఖల అధికారులను సన్మానిస్తున్న గ్రామస్తులు

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్‌ గ్రామంలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన వివిధ శాఖల అధికారులను గ్రామస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. రుక్మాపూర్‌ క్లస్టర్‌ ఏఈవోగా పనిచేసిన ప్రసన్నకుమార్‌, ఏఎస్‌ఎం లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మెహతాబ్‌ను మాజీ సర్పంచులు శ్రీనివాస్‌, లింగయ్య, మాజీ ఎంపీటీసీ రంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌ చిరంజీవి, సం పత్‌, మోహన్‌, రవి, తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంట: క్రాంతికుమార్‌ను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్‌ ఆగయ్య, వార్డు సభ్యులు

జమ్మికుంట: మండలంలోని పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి, ఇటీ వల బదిలీపై వెళ్లిన క్రాంతికుమార్‌కు జీపీ పాలకవ ర్గం మాజీ సభ్యులు ఆదివారం వీడ్కోలు సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ అభి వృద్ధికి కృషి చేశారని, ఆయన సేవలను కొనియా డారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ ఆగయ్య, మాజీ ఉప సర్పంచ్‌ రాము, మాజీ వార్డు సభ్యులు శంకర్‌, స్వరూప, సరోజన, సంజీవరావు, సూరం రవీందర్‌, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీపీ మండల్‌ జయంతి



కేక్‌ కట్‌చేస్తున్న బీసీ సంఘం నాయకులు

ఇల్లందకుంట: బీసీలకు రిజర్వేషన్లు కల్పించి సమా జంలో తలెత్తుకునేలా చేసిన ఘనత బీపీ మండల్‌కే దక్కుతుందని ఇల్లందకుంట మండలంలోని బీసీ నాయకులు అన్నారు. ఆదివారం బీపీ మండల్‌ జ యంతి సందర్భంగా ఇల్లందకుంట మండల కేం ద్రంలోని చౌరస్తా వద్ద ఏపీబీసీ చైతన్యసమితి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంయుక్తంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మోతుకూరి శ్రీనివాస్‌గౌడ్‌, కారింగుల రాజేందర్‌, గైకోటి రాజు, తోడేటి మధుకర్‌, వినయ్‌, దేవేందర్‌, మల్లయ్య, పైడిపల్లి వీరస్వామి, మురారి రాజు, ఆరెల్లి తిరు పతి, బొమ్మ శ్రీనివాస్‌, శంకర్‌, రాజు, వెంకటేశ్‌, వికాస్‌, సురేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

కొండచిలువ ప్రత్యక్షం



శంకరపట్నం: మండలంలోని కాచాపూర్‌ గ్రామ శివారులో రైతు చిలువేరు మధునయ్య వ్యవసాయ భూమిలో ఆదివారం కొండచిలువ ప్రత్యక్షమైంది. దీంతో కంగారుపడిన రైతు కొండచిలువ పొలం లోకి వెళ్తే ప్రమాదమని భావించి కర్రసాయంతో సమీపంలోని గుట్టల్లో వదిలిపెట్టాడు.

ఐఐటీని సందర్శించిన విద్యార్థులు



రామడుగు: మండలంలోని వెలిచాల సరస్వతి పాఠశాల విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లోని ఐఐటీని కళాశాలను సందర్శించారు. ఐఐటీ ఫిజిక్స్‌ డిపార్ట్‌ మెంట్‌ ప్రొఫెసర్‌ పెద్దిగారి మహేశ్‌ ఐఐటీలోని పలు విభాగాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ వివరించారు. పాఠశాల కరస్పాండెంట్‌ శ్రీనివాస్‌ మాట్లా డుతూ.. విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినోదం కూడా చాలా అవసరమని, అందుకే ప్రత్యేకంగా ఫీల్డ్‌ట్రిప్‌ ఏర్పాటు చేశామని, ఇదీ విద్యార్థులకు ఉపయో గపడుతుందన్నారు. టీచర్లు ప్రణీత, సునంద, అంజయ్య, జోసెఫ్‌ మనోహర్‌, శ్రీనివాస్‌, ఐఐటీ స్టూడెంట్స్‌ కిషోర్‌ కలిత, సత్యప్రభ లెంకల పాల్గొన్నారు.



శంకరపట్నం: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని నల్లవెంకయ్యపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో వర్షం నీరు నిలుస్తోంది. దీంతో విద్యార్థులు వర్షం నీటిలో నుంచి పాఠశాలకు వస్తున్నారు. వర్షం నీరు స్కూల్‌ ఆవరణలో నిల్వకుండా మొరం పోయించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మధుసూదనాచారి, ఎంఈవో, శంకరపట్నం, ఫోన్‌ నంబర్‌: 9160290135

వాట్సప్‌ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్‌ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉం దో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్‌ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్‌, బల్లార్షా(ఎగువ) వైపు..

12761:	తిరుపతి–కరీంనగర్‌ సూపర్‌ ఫాస్ట్‌ ఎక్స్‌ప్రెస్‌(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్‌–కాజీపేట్‌–సిర్పూర్‌ టౌన్‌	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్‌–హైదరాబాద్‌ టూ సిర్పూర్‌ కాగజ్‌నగర్‌	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్‌ ప్యాసింజర్‌–భద్రాచలం రోడ్‌ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్‌ సూపర్‌ ఫాస్ట్‌ ఎక్స్‌ప్రెస్‌–సికింద్రాబాద్‌ టూ సిర్పూర్‌ కాగజ్‌నగర్‌	10.43 గంటలకు
12721:	దక్షిణ్‌ ఎక్స్‌ప్రెస్‌–హైదరాబాద్‌ టూ హాజరాయ్‌ నిజామొద్దీన్‌	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్‌ ఎక్స్‌ప్రెస్‌–సికింద్రాబాద్‌ టూ రాయ్‌పూర్‌ జంక్షన్‌	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్‌ ఎక్స్‌ప్రెస్‌–సికింద్రాబాద్‌ టూ ధానాపూర్‌	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్‌(బుధ, శని)–ఎంజీఆర్‌ చెన్నై సెంట్రల్‌ టూ లక్నో జంక్షన్‌	18.08 గంటలకు
16031:	అండమాన్‌ ఎక్స్‌ప్రెస్‌(ఆది, బుధ, గురువారాలు)– ఎంజీఆర్‌ చెన్నై సెంట్రల్‌ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్‌ ఎక్స్‌ప్రెస్‌–సికింద్రాబాద్‌ టూ సిర్పూర్‌ కాగజ్‌నగర్‌	18.25 గంటలకు
17035:	కాజీపేట్‌ బల్లార్షా ఎక్స్‌ప్రెస్‌–కాజీపేట్‌ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్‌ టూ గోరఖ్‌పూర్‌ ఎక్స్‌ప్రెస్‌(మంగళవారం)	08.55 గంటలకు

జమ్మికుంట నుంచి కాజీపేట్‌, వరంగల్‌(దిగువ) వైపు..

12772:	రాయ్‌పూర్‌ సికింద్రాబాద్‌ ఎక్స్‌ప్రెస్‌–రాయ్‌పూర్‌ టూ సికింద్రాబాద్‌	04.11 గంటలకు
17234:	భాగ్యనరగ్‌ ఎక్స్‌ప్రెస్‌–సిర్పూర్‌ కాగజ్‌నగర్‌ టూ సికింద్రాబాద్‌	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్‌ ఎక్స్‌ప్రెస్‌–బల్లార్షా టూ కాజీపేట్‌	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌–సిర్పూర్‌ కాగజ్‌నగర్‌ టూ సికింద్రాబాద్‌	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్‌ ప్యాసింజర్‌ సిర్పూర్‌టౌన్‌ టూ భద్రాచలం రోడ్‌	14.45 గంటలకు
16032:	అండమాన్‌ ఎక్స్‌ప్రెస్‌(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్‌ చెన్నై సెంట్రల్‌	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్‌ (మంగళ, శుక్ర)– లక్నో జంక్షన్‌ టూ ఎంజీఆర్‌ చెన్నై సెంట్రల్‌	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్‌ ఎక్స్‌ప్రెస్‌–సిర్పూర్‌ కాగజ్‌నగర్‌ టూ సికింద్రాబాద్‌	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్‌ ఎక్స్‌ప్రెస్‌–దానాపూర్‌ టూ సికింద్రాబాద్‌ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్‌ ఎక్స్‌ప్రెస్‌–నిజామొద్దీన్‌ టూ హైదరాబాద్‌ జంక్షన్‌	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్‌–బల్లార్షా టూ కాజీపేట్‌	19.09 గంటలకు
12762:	కరీంనగర్‌, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌(గురు, ఆది) కరీంనగర్‌ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్‌ టూ యశ్వంత్‌పూర్‌ ఎక్స్‌ప్రెస్‌(ఆదివారం)	10.09 గంటలకు

పీహెచ్‌డీ చేసినవారిని సన్మానించిన గ్రామస్తులు



తిమ్మాపూర్‌: రామాలయంలో నోముల సుధీర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కొత్తపల్లి గ్రామస్తులు

తిమ్మాపూర్‌: రాజస్థాన్‌లోని శ్రీమహర్షి కళాశాలలో వాస్తు శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసి గోల్డ్‌ మెడల్‌ సాధించిన కొత్తపల్లి గ్రామానికి చెందిన నోముల సుధీర్‌గౌడ్‌ను గ్రామస్తులు ఆదివారం సన్మానిం చారు. రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సుధీర్‌ మాట్లాడారు. వాస్తు శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్‌ అందుకోవడం గర్వం గా ఉందని, 2021లో పొట్టి శ్రీరాములు యూనివ ర్సిటీలో జ్యోతిర్‌ వాస్తు శాస్త్రంలో పీజీ పూర్తి చేశా నన్నారు. ఇంటి ప్లాన్‌తో పాటు వాస్తు శాస్త్రీయ అను సారం చేయడం చాలా ముఖ్యమని పీహెచ్‌డీ పూర్తి చేశానన్నారు. తల్లిదండ్రులు నోముల సుజాత, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు సోదరుడు సాయిరామ్‌గౌడ్‌ ప్రోత్సాహం అందించారని తెలిపాడు.



చిగురుమామిడి: సంపత్‌రెడ్డి, భూపతిరెడ్డికి సన్మానం

చిగురుమామిడి: మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన చాడ సంపత్‌రెడ్డి ఇటీవల కంప్యూటర్‌ సైన్స్‌ అండ్‌ ఇంజినీరింగ్‌ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసి జెఎన్‌టీయూ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ పొం దాడు. సంపత్‌రెడ్డి, తండ్రి భూపతిరెడ్డిని ఆదివారం గ్రామస్తులు శాలువా, పూలమాలలతో సన్మానిం చారు. కార్యక్రమంలో దాసరి సాగర్‌రెడ్డి, వడ్ల వెంక టస్వామి, కల్వల సంపత్‌రెడ్డి, గోపగోని శ్రీనివాస్‌, తమ్మిశెట్టి విజయ్‌, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్‌, మహేందర్‌, బొల్లి రమేశ్‌, సాయి కుమార్‌, భాను, అవినాశ్‌ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్‌ పట్టివేత

జమ్మికుంట: ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టు కొని ఆదివారం కేసు నమోదు చేశామని టౌన్‌ సీఐ వరంగంటి రవి తెలిపారు. మున్సిపల్‌ పరిధి కొత్తప ల్లి వద్ద అనుమతి లేకండా ఇసుక తరలిస్తున్న ట్రాక్ట ర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామని తెలిపారు. అనంతరం జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్‌ డ్రైవర్‌ రాస పల్లి మల్లేశ్‌, తనుగుల గ్రామానికి చెందిన యాజమాని జూకంటి కమల్‌కుమార్‌పై కేసు నమోదు చేశామని వివరించారు.